# టిడిపిలో చేరిన మామిడి ఈశ్వరరావు



## -పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే చినరాజప్ప

**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం నియోజకవర్గంలో పెద్దాపురం పట్టణం నకు సంబంధించిన 10 వ వార్డు మరియు 12 వార్డు లకు సంబంధించి మామిడి ఈశ్వరరావు, ముత్యాల శ్రీను (మురారి శ్రీను) లతో పాటు 50 కుటుంబాలు మాజీ మున్సిపల్ చైర్మన్ మరియు తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాజా సూరిబాబు రాజు అధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించి మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ఫ్యాను రెక్కలు విరిచెయ్యడానికి జనం కసితో సిద్ధంగా ఉన్నారు. ఎవరిది అభివృద్ధి పాలనో.. ఎవరిది విధ్వంస పాలనో ప్రజలకు తెలుసునని..... బూటకపు ప్రసంగాలు కాదు... దమ్ముంటే వైసీపీ నాయకులు బహిరంగ చర్చకు రావాలి? ఎవరి పాలన స్వర్ణయుగమో... ఎవరి పాలన రాతి యుగమో తేల్చేద్దాం అని, రూ.10 ఇచ్చి రూ.100 దోచిన జగన్ సంక్షేమ గురించి చెప్పడమా? రాష్ట్రంలో ఏ మూల చూసినా అభివృద్ధి లేదు...ఏ ఊరుకెళ్లినా వైసీపీ పాలనలోని 5 ఏళ్ల విధ్వంసం కనపడుతుందని తెలిపారు.వందల కోట్లు ఖర్చు చేస్తూ.... అధికార దుర్వినియోగంతో సిద్ధం అని సభలు పెడుతున్నారు. జగన్ నోటి నుంచి వచ్చేవి అన్నీ అసత్యాలు, బూటకపు ప్రసంగాలు, తప్పుడు ప్రచారాలు. రూ.10 ఇచ్చి రూ.100 దోచేయడం జగన్ సంక్షేమం. సహజ వనరుల దోపిడీతో, స్కాం కోసమే స్కీం పెట్టాడని అన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా పట్టణ అధ్యక్షులు రంది సత్యనారాయణ, టిడిపి నాయకులు తూతిక రాజు, కురుపూరి రాజు, యాళ్ల వీరబాబు, కడియం శ్రీను, గె ద్దం పెదకాపు,సింగన అరవింద్ కుమార్,మరియు కార్యకర్తలు పాల్గొన్నారు అనంతరం పెద్దాపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు


నేటి దినపత్రిక

17 వ

సూర్య

www.suryaa.com

కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా

కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా

శనివారం,30 మార్చి 2024




# పిఠాపురం నుండి జనసేనాని ఎన్నికల ప్రచారం

- ఈనెల 30 నుండి ఏప్రియల్ 12 వరకు వారాహి తొలివిడత యాత్ర
- పిఠాపురంలోనే ఉగాది వేడుకలు



**కాకినాడ, మేజర్ న్యూస్ ప్రతినిధి :** జనసేనాని పవన్ కళ్యాణ్ తన ఎన్నికల ప్రచారాన్ని ఈ నెల 30వ తేదీ నుండి ప్రారంభించనున్నారు. రెండు వారాలపాటు తన తొలి విడత ఎన్నికల ప్రచారంలో జనసేన అభ్యర్థులు పోటీ చేసి స్థానాలపైనే ప్రధానంగా దృష్టి సారిస్తూ తన ఎన్నికల ప్రచారాన్ని సాగిస్తారు. జనసేనాని పవన్ కళ్యాణ్ ఈనెల 30వ తేదీ నుంచి ఎన్నికల ప్రచారం ప్రారంభం కానుంది. పిఠాపురం కేంద్రంగా రాష్ట్రవ్యాప్త పర్యటనలకు జనసేనాని ప్రణాళికలు రూపొందించారు. తాను స్వయంగా పోటీ చేసే పిఠాపురం నుంచి శనివారం ఎన్నికల ప్రచారం ప్రారంభించి ఏప్రిల్ 2 వరకు పిఠాపురం నియోజకవర్గ పరిధిలోనే ఉంటారు. ఏప్రిల్ 3న తెనాలి, ఏప్రిల్ 4న నెల్లిమర్ల, ఏప్రిల్ 5వ తేదీన అనకాపల్లిలో ప్రచారం నిర్వహిస్తారు. ఏప్రిల్ 6న యలమంచిలి, ఏప్రిల్ 7న పెందుర్తి, ఏప్రిల్ 8న కాకినాడ రూరల్ లో ప్రచారం నిర్వహించి, ఏప్రిల్ 9 వ తేదీన పిఠాపురంలో ఉగాది వేడుకల్లో పాల్గొంటారు. ఏప్రిల్ 10న రాజోలు, ఏప్రిల్ 11న పి.గన్నవరం, ఏప్రిల్ 12న రాజానగరంలో ప్రచార కార్యక్రమాలు చేస్తారు.

శనివారం మధ్యాహ్నం 1:30కు పవన్ కళ్యాణ్ గొల్లప్రోలుకు హెలికాప్టర్ ద్వారా చేరుకుంటారు. అక్కడ నుంచి ఆయన పిఠాపురంలో తాను బస చేసే గోకులం హొటల్ కి వెళ్తారు. కొద్దిసేపు విరామం అనంతరం పిఠాపురం పురుహూతికా అమ్మవారి శక్తి పీఠానికి చేరుకుంటారు. వారాహి వాహనానికి పూజలు చేస్తారు. అక్కడి నుంచి శ్రీపాద శ్రీవల్లభ సంస్థానానికి వెళ్లి దత్తాత్రేయస్వామివారి తొలి అవతారం అయిన శ్రీపాద వల్లభుడిని దర్శించుకుంటారు. అదేవిధంగా సమయాన్ని బట్టి యు.కొత్తపల్లి బషీర్ బీబీ దర్గాను సందర్శిస్తారు. లేనిపక్షంలో అక్కడి నుంచి చేబ్రోలు చేరుకుని బహిరంగ సభలో వారాహివాహనంద్వారాప్రసంగిస్తారు. ఇది మొదటిరోజు కార్యక్రమం. ఎన్నికలకోడ్ అమలులో ఉండడంతో దేవాదాయశాఖకు చెందిన పురుహూతికా అమ్మవారు, శ్రీపాద శ్రీ వల్లభ సంస్థానంలో పరిమిత సంఖ్యలో మాత్రమే పవన్ కళ్యాణ్‌తో పాటు నాయకులను అనుమతించనున్నారు. అదేవిధంగా కండువాలు లేకుండా లోనికి వచ్చేవిధంగా ముందుగానే ఆలయ ఈవోలు పులి నారాయణమూర్తి, ఆర్.సౌజన్య జాగ్రత్తలు తీసుకుంటున్నారు. శ్రీపాద శ్రీ వల్లభునికి దత్తపుత్రునిగా తాను పిఠాపురం నుంచి పోటీ చేస్తున్నానని, తరచూ ముఖ్యమంత్రి జగన్ తనను దత్తపుత్రుడు అంటున్నారు. అందుకే తాను పిఠాపురానికి దత్తపుత్రునిగా శ్రీపాద శ్రీ వల్లభుని దత్తునిగా వస్తున్నట్లు పవన్ ఇప్పటికే ప్రకటించారు. పవన్ కళ్యాణ్ పర్యటన సందర్భంగా భారీ పోలీసుబందోబస్తు ఏర్పాటుచేసారు. మూడు రోజులపాటు ఆయన పిఠాపురంలోని గోకులం హొటల్‌లోనే బస చేయనున్నారు.

**జనసేనాని పవన్ కళ్యాణ్ తొలివిడత ఎన్నికల ప్రచార పర్యటన వివరాలు :**

మార్చి 30 నుండి ఏప్రిల్ 2 వరకు పిఠాపురం
ఏప్రిల్ 3 – తెనాలి, ఏప్రిల్ 4 – నెల్లిమర్ల
ఏప్రిల్ 5 – అనకాపల్లి,ఏప్రిల్ 6 – ఎలమంచిలి
ఏప్రిల్ 7 – పెందుర్తి,ఏప్రిల్ 8 – కాకినాడ రూరల్
ఏప్రిల్ 9 – పిఠాపురంలో ఉగాది వేడుకలు
ఏప్రిల్ 10 – రాజోలు,ఏప్రిల్ 11 – పి.గన్నవరం
ఏప్రిల్ 12 – రాజానగరం

# ఈవిఎమ్ స్ట్రాంగ్ రూమ్ తనిఖీ చేసిన సిఈవో

## -విజిటర్స్ రిజిస్టర్‌లో సంతకం చేసిన ముఖేష్ కుమార్ మీనా



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** తూర్పు గోదావరి జిల్లా పర్యటనలో భాగంగా ఈ వి ఎమ్ గోడౌన్ తనిఖీ చెయ్యడం జరిగిందనీ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా వెల్లడించారు. శుక్రవారము మధ్యహ్నాం కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా కె. మాధవీలత , ఎస్పి పి. జగదీష్, రాజకీయా పార్టీల ప్రతినిధులు, తదితరులతో కలిసి స్థానిక ఎఫ్ సి ఐ గోడౌన్ లో ఏర్పాటు చేసిన ఈ వి ఎమ్ గోడౌన్ ను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి డా కే. మాధవీలత , జిల్లాలోనీ ఏడు అసెంబ్లీ నియోజక వర్గాల పరిధిలోకి ఈ వి ఎమ్ లు, వివి ప్యాట్స్, కంట్రోల్ యూనిట్స్ భద్రపరచడం జరిగిందనీ పేర్కొన్నారు. ఈ సందర్భం గా వివిధ నియోజక వర్గాలకు చెందిన పార్లమెంటు, అసెంబ్లీ నియోజక వర్గాల వారీగా ఈ వి ఎమ్ అనుబంధ యూనిట్స్ విషయంలో తీసుకున్న భద్రత పరమైన అంశాలను సి ఈ వో ముఖేష్ కుమార్ మీనా కు వివరించడం జరిగింది. ఈ సందర్భంగా ఈ వి ఎమ్ గోడౌన్ నుంచి ఆయా నియోజక వర్గాల కు చెందిన తాత్కాలిక స్ట్రాంగ్ రూమ్ లకీ తరలించే విధానం, తదితర అంశాలపై సీ ఈ వో సమీక్షించారు. తదుపరి రాజకీయ పార్టీల ప్రతినిధులతో మాట్లాడడం జరిగింది. తదుపరి అక్కడ ఉన్న ఈ వి ఎమ్ గోడౌన్ సందర్శన రిజిస్టర్ లో ముఖేష్ కుమార్ మీనా సంతకం చేశారు. తొలుత రాజమహేంద్రవరం కు చేరుకున్న రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా కు కలెక్టర్ మాధవీలత, సబ్ కలక్టర్ ఆశుతోష్ శ్రీవాత్సవ్, ఆర్డీవో ఏ. చైత్ర వర్షిణి తదితరులు స్వాగతం పలికారు.రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా తో పాటు జిల్లా కలెక్టర్ డా కె. మాధవీలత, ఎస్పి పి.. జగదీష్, రాజకీయా పార్టీల ప్రతినిధులు కాంగ్రెస్ నలబాటి రమేష్ (శ్యామ్) , బిజేపి – బొర్రా రామచంద్ర రావు, అప్ – నాగులపాటి సుబ్రహ్మణ్యం, వైయస్ఆర్ సీపీ – కే. రాజశేఖర్, టిడిపి – ఆనంద్ సలాది, కే ఆర్ ఆర్ సి – ఎస్డిటీ ఆర్. కృష్ణ నాయక్, తహసీల్దార్, ఎలక్షన్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలుగు వాడి సత్తాచాటి 42 ఏళ్ళు

## -మాజీ జడ్పీటిసి ముత్యాల రామారావు



**వి.ఆర్.పురం, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీని కందుకూరి వీరేశలింగం, గురజాడ అప్పారావు, పొట్టి శ్రీరాములు, అంబేద్కర్,జ్యోతిరావుఫ ూలే,లాంటి అతిరథమహారథులు స్ఫూర్తితో తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిదని, తెలుగువారి సత్తాచాటి, 42 సంవత్సరాలు కావస్తుందని ఈరోజు మనందరికీ పండుగ రోజుని మాజీ జడ్పీ.టి.సి.ముత్యాల రామారావు, స్పష్టంచేశారు.శుక్రవారం జడ్పీ.టి.సి.వాళ్ళ రంగారెడ్డి, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఆచంట శ్రీనివాసరావు, ఆధ్వర్యంలో వరరామచంద్రాపురం, మండలం రేఖపల్లిలో 42.వ.ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముత్యాల రామారావు మాట్లాడుతూ 1982 మార్చి 29 తారీకున మధ్యాహ్నం2:30 గంటల నిమిషాలకు, నందమూరి తారకరామారావు, ప్రకటించారని ఆయన గుర్తుచేశారు. అప్పటినుండి 42 ఏళ్ళు గడుస్తున్నా అదే ఆదరణతో జాతీయ స్థాయిలో ఎన్నో చంచలనాలకు నాంది పలికిందని ఆయన తెలిపారు. తెలుగుదేశం పార్టీ, తెలుగు వారి సత్తా ఏంటో ఢిల్లీలో తలెత్తుకునేలా చేసింది గుర్తింపు తెచ్చింది నందమూరి తారకరామారావుని,ఆయన వివరించారు. నందమూరి తారకరామారావు,నారా చంద్రబాబునాయుడు, నాయకత్వంలో నేటికీ రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రజలు ఆదరిస్తున్నారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. తెలుగు ప్రజల ఆత్మ గౌరవంకోసం,అణగారిన ప్రజలకు అండగా నిలిచిన ఏకైక పార్టీ అన్న నందమూరి తారకరామారావు ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీని ఆయన అన్నారు. ఈ పసుపు జెండా అర్థం, సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు,పేదల ఆశయ సాధన కోసం ఏర్పడిన పార్టీ నే తెలుగుదేశం పార్టీని ఆయన గర్వంగా చెప్పారు.పార్టీ కోసం,అందరం ఏక కాలంలో ఒక్కటై పూర్వవైభవం సంతరించుకునేలా పనిచేయాలని సూచించారు. ఈ 42వ ఆవిర్భావదినోత్సవ కార్యక్రమంలో కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# టీడీపీ ఆవిర్భావం ఒక సంచలనం

- యుగపురుషుడు ఎన్టీఆర్
- 42 ఏళ్లలో తొలిసారి బ్యాలెట్లో సైకిల్ స్థానంలో గ్లాస్ గుర్తు
- నియోజకవర్గ కోఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణమూర్తి
- ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎంపీ అభ్యర్థి ఉదయ్



**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అని నినదిస్తూ.. పేదల జీవితాలకు పెన్నిధిగా అన్నదాతలకు ఆశాదీపంగా, ఆడపడుచులకు అన్నగా, బడుగుల సంక్షేమానికి వినూత్న పథకాలెన్నో తెచ్చిన ఘనత యుగపురుషుడు స్వర్గీయ నందమూరి తారక రామారావుదేనని కాకినాడ రూరల్ నియోజక వర్గ కోఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి అన్నారు. వలసపాకల లోని స్వగృహంలో పార్టీ శ్రేణుల మధ్య తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాకినాడ రూరల్ మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి సత్యనారాయణ మూర్తి, టీడీపి, జనసేన ,బిజెపి ఉమ్మడి పార్లమెంట్ అభ్యర్థి తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్,టీడీపి శ్రేణులు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం వారి చేతుల మీదుగా కేక్ కటింగ్ నిర్వహించి శ్రేణులకు స్వీట్లు, కేకు పంచిపెట్టారు.తొలుత ఎంపీ అభ్యర్థి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ కాకినాడ రూరల్ మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ కోఆర్డినేటర్ పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణమూర్తి దంపతులను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. పిల్లి దంపతులు ఉదయ్‌కి దుస్సాలువాతో సత్కరించి అనంతరం పార్టీ శ్రేణులను పరిచయం చేశారు. ఈ సందర్భంగా వారు పాత్రికేయులతో మాట్లాడుతూ..1982 మార్చి 29న స్వర్గీయ ఎన్టీఆర్ చేతుల మీదుగా ఆవిర్భవించిందని, టీడీపీ ఆవిర్భావం ఒక సంచలనమని, ఎన్టీఆర్ తపన, ఆశయం, ఆవేశం నుంచి పార్టీ ఆవిర్భించిందన్నారు.పార్టీని స్థాపించి 9 నెలల్లోనే తెలుగు బావుటాను ఎగురవేసిన యుగపురుషుడు ఎన్టీఆర్ అని అన్నారు. ప్రాంతీయ పార్టీగా ఆవిర్భవించిన టీడీపీ.. జాతీయ రాజకీయాలను ప్రభావితం చేసిందన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో నేటి దుష్టపాలనను తరిమికొట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఇదే ఆయనకు నిజమైన నివాళని అన్నారు. నియోజక కోఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అవిర్భవించిన 42 ఏళ్ళల్లో నియోజకవర్గంలో తొలిసారి బ్యాలెట్‌లో అసెంబ్లీ, పార్లమెంట్ సంబంధించి సైకిల్ గుర్తు స్థానంలో గ్లాసు గుర్తు ఉండనుందని, రాష్ట్ర భవిష్యత్తు దృష్ట్యా ఉమ్మడి పార్టీల అధినాయకులు తీసుకున్న నిర్ణయం ప్రకారం తాము అసెంబ్లీ, పార్లమెంట్ అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. అందుకు అనుగుణంగా జనసేన పార్టీ గ్లాస్ గుర్తును ప్రజల్లో మరింత తీసుకువెళ్లి ఉమ్మడి పార్టీ అభ్యర్థులను గెలిపించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో కరప జడ్పిటిసి బుంగా సింహాద్రి, మాజీ కార్పొరేటర్లు పాలిక ఉషారాణి, పలివెల త్రిమూర్తులు, లోవబాబు, టీడీపి నాయకులు నరసింగరావు, యాళ్ల రాజా , బొజ్జా భవాని సాంబశివరావు, ప్రకాష్, లోవరాజు, మేడిశెట్టి యేసు, పంపన బుజ్జి, తాతపూడి రామకృష్ణ, అచ్యుత్, వెంకటేశ్వరరావు, దొరబాబు, టీడిపి జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రెడ్డి సుబ్రహ్మణ్యం ను సత్కరించిన టిడిపి నాయకులు



**అంబాజీపేట, మేజర్ న్యూస్ :** రాష్ట్ర పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులుగా రెడ్డి సుబ్రహ్మణ్యం నియమించినందున సందర్భంగా పలువురు టిడిపి నాయకులు దుశ్శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియచేశారు. గంగలకుర్రు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్ష కార్యదర్శులు యర్రంశెట్టి వీరభద్రరావు, కమిడి వీర వెంకట సత్యనారాయణ (అబ్బు ), అంబాజీపేట మండల రజక సంఘం అధ్యక్షులు నేదునూరి కళ్యాణ్, నేదునూరి కొండబాబు, అధికారపు శ్రీనివాసరావు, అధికార వీర వెంకట సత్యనారాయణ, నేదునూరి గురు ప్రసాద్, అధికారపు గురు ప్రసాద్, శివ పాల్గొన్నారు.


అమృతమూర్తినికి నివాళి

1970 సం॥రం నుండి మూడు దశాబ్ధాలకు పైగా అనేక మంది విద్యార్థినీ, విదార్థులకు ఉచిత విద్యాబోధన అందించి వారి భవిష్యత్తును తీర్చిదిద్దిన మహోన్నత విద్యా దాత్రి



జననం: 1941
మరణం: 21-03-2024

బెహరా
బాలా త్రిపుర సుందరి దివ్యలక్ష్మి

ది. 30-03-2024 తేదీన "వైకుంఠ సమారాధన"
అంబాజీపేట- పెద్దవీధిలో మా స్వగృహమునందు
జరుపబడునని తెలియపర్చుచున్నాము.

ఇట్లు

బెహరా అనంత బాల ప్రహ్లాద రాజేష్
మేనల్లుడు

చింతలపూడి రాజా బాల ఫణి మారుతి
కుమారుడు


# పేదలను దోచుకునే వైసిపి పార్టీని ఇంటికి సాగనంపుదాం

## - సంపద సృష్టించే చంద్రన్న ప్రభుత్వాన్ని తెచ్చుకుందాం- కొండబాబు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** పేదల సంపదను దోచుకునే వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపి సంపద సృష్టించే చంద్రన్న ప్రభుత్వాన్ని తెచ్చుకోవడానికి ఆంధ్ర రాష్ట్ర ప్రజలు ఎన్నికల కోసం ఎదురుచూస్తున్నారని కాకినాడ సిటీ మాజీ శాసనసభ్యులు తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి అభ్యర్థి వనమాడి కొండబాబు పేర్కొన్నారు. ప్రజాగళం ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా కాకినాడ సిటీ నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన, భాజపా పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వనమడి కొండబాబు గురువారం స్థానిక 20 వ డివిజన్ రణదీప్ నగర్ మహాలక్ష్మి నగర్ ప్రాంతాల్లో పర్యటించి సూపర్ సిక్స్ సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీ చేసి ఓటు అభ్యర్థించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ అయిదేళ్ల పాలనలో పన్నులు, అధిక ధరలతో పేదల రక్తం జలగల్లా పీల్చి దోచుకున్నారని, వైసిపి పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ తుంగలో తొక్కి ప్రజలను మోసం చేశారని, రాష్ట్ర పరిస్థితుల దృష్ట్యా సంపదను సృష్టించే తెలుగుదేశం, జనసేన, భాజపా ప్రభుత్వం అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని, ప్రజల ఆస్తులను, ప్రజాధనాన్ని, పాటు పకృతి వనరులను కూడా దోచుకున్నారని, సొంత ప్రయోజనాల కోసం అక్రమ సంపాదన కోసం తప్ప నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడిన దాకులాలు లేవని, వైసిపి దోపిడీ రాజ్యాన్ని అరికట్టి ప్రజల సొమ్మును కాపాడాలంటే వచ్చే ఎన్నికలలో తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి అభ్యర్థులను గెలిపించి నరేంద్ర మోడీ చంద్రబాబు, పవన్ కళ్యాణ్, సారధ్యంలో చంద్రన్న ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకొని ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు గొరుసు దుర్గారావు, ఆకుల దుర్గాప్రసాద్ జాన్ వెస్లీ, కామాడి బైరస్వామి, ఆకుల శ్రీధర్ స్వామి, సి.హెచ్. నాగరాజు, పాలేపు నాగేశ్వరరావు, ఆకుల విక్టర్ రాజు, పినపోతు శ్రీను, ఆకుల రవికుమార్ వర్మ, కొల్లు ప్రసాద్, ఓలేటి ఆదినారాయణ, చెక్క గోవరాజు, కాలాడి ఏడుకొండలు, దేవానందం, శ్రీను, కోపనాతి రవి వర్మ, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

# వెలిచేరు గ్రామం నుండి టీడీపీలోకి చేరికలు

## - కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించిన బండారు



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** మండలంలోని వెలిచేరు గ్రామం నుండి పలువురు శుక్రవారం సొంత పార్టీ టీడీపీ గూటికి చేరారు. వీరికి కొత్తపేట నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన, భాజపాల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు సత్యానందరావు వాడపాలెంలోని తన నివాసంలో వారికి కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వేల్పూరి అంజయ్య వేల్పూరి సత్యనారాయణ, అవిడి సత్యనారాయణ, వేల్పూరి అన్నవరం, వేల్పూరి శ్రీను, కట్టుంగ నాగన్న, వేల్పూరి మంగయ్య, కట్టుంగ వెంకటేశ్వర్లు తదితరులకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ముదునూరి వెంకట్రాజు, మెర్ల గోపాలస్వామి, కవల సత్తిబాబు, సురపురెడ్డి సత్య, తోట రజిని, వరదా సూరిబాబు, అయినం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# యేసుక్రీస్తు ద్వారా సర్వమానవాళికి విమోచన



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** ప్రభువైన యేసుక్రీస్తు కల్వరి శిలువలో తన రక్తం చిందించడం వల్ల సర్వమానవాళికి విమోచన కలిగిందని పాస్టర్ ఎన్.వి రావు పేర్కొన్నారు. రావులపాలెం లోని బేతేస్థ ప్రార్థనా మందిరంలో శుక్రవారం గుడ్‌ఫ్రైడేను వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ ఎన్.వి.రావు మాట్లాడుతూ యేసుక్రీస్తు సిలువలో పలికిన ఏడు మాటలను గూర్చి బోధిస్తూ క్షమా గుణం, బాధ్యత, ప్రేమ, పాపపు ఒప్పుకోలు, దయా గుణాలను అలవర్చుకోవాలన్నారు. పాపుల కోసమే యేసుక్రీస్తు ఈ లోకంలో జన్మించి, శిలువలో రక్తం చిందించి ప్రాణాలు అర్పించారని కొనియాడారు. పాపపు జీవితాన్ని వదలి క్రీస్తు చూపిన మార్గంలో నడిచి పరలోకం చేరాలని బోధించారు. పలు గ్రామల నుండి వేలాదిమంది విశ్వాసులు హాజరై ప్రార్థనలు చేశారు. అనంతరం హాజరైన విశ్వాసులకు ప్రత్యేక ప్రార్థనలు చేసి, ద్రాక్షరసం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ ఎన్. అద్భుత్ రాజా, పాస్టర్ ఎన్. రక్షణ్ రాజా తదితరులు పాల్గొన్నారు.


## గ్రామ పంచాయితీ కార్యాలయము, పెనుగుదురు

### టెండరు నోటీసు

రి.క.నం : 10/2024 తేదీ : 15-03-2024

కాకినాడ జిల్లా, కరప మండలం, పెనుగుదురు గ్రామ పంచాయితీకి 2024-25 సం.నకు అవసరమగు ఈ దిగువ షెడ్యూల్‌లో ఉదహరించిన అంశములు సరఫరా చేయుటకు గాను మరియు వివిధ సేవలు చేయుటకు గాను సీలు చేసిన టెండర్లు ది.30.03.2024వ తేదీ ఉదయము 10 గం. నుండి ఉదయము 11 గం. వరకు స్వీకరించిన అనంతరం తీసుకొని వున్న సదరు టెండర్లు ఈ దిగువన సంతకము చేసినవారిచే కాని లేక వారి అనుమతి పొందిన వేరొకరిచే గాని అదేరోజు అప్పటికి హాజరులో ఉన్న టెండరుదార్ల సమక్షములో మధ్యాహ్నం 12 గం.లకు టెండర్లు తెరువబడును. నిర్ణీత ధరావత్తు చెల్లించి సదరు రసీదును టెండరుకు జతపరచవలెను. ఏ విధమైన కారణము చూపకుండా టెండర్లు రద్దు చేయుటకు మరియు వాయిదా వేయుటకు కార్యదర్శి వారికి అధికారము కలదు.

| వ. నం. | పని మరియు వస్తు వివరములు | టెండరు ధరావత్తు |
|---|---|---|
| 1. | 2024-25 వ సం.నకు అవసరమగు బుక్స్ & ఫార్మ్స్ స్టేషనరీ సరఫరా చేయుటకు | 100/- |
| 2. | 2024-25వ సం.నకు పి.హెచ్. సామాగ్రి బ్లీచింగ్, ముగ్గు, ఫినాయిల్, సోడియం హైపోక్లోరైడ్, మెలాథీన్ వంటి ప్రజారోగ్య సామాన్లు సరఫరా చేయుటకు | 500/- |
| 3. | 2024-25వ సం.నకు పి.డబ్ల్యూ.ఎస్. సామాగ్రి సరఫరా చేయుటకు | 100/- |
| 4. | మోటార్ ఆపరేటర్ సేవల కొరకు ఒకరు | 100/- |
| 5. | ఎలక్ట్రీషియన్ సేవలు మరియు వీధి దీపముల రిపేర్లు కొరకు ఒకరు | 100/- |
| 6. | శానిటేషన్ సేవల కొరకు స్వీపర్లు (10 గురు), మేస్త్రి సేవల కొరకు (1 గురు), ఆఫీస్ స్వీపర్ (1 గురు) | 100/- |

**గమనిక :** 1) సిబ్బంది జీతములు, కరెంటు బిల్లులు పోను పంచాయితీ నిధుల నిల్వలను బట్టి బిల్లులను చెల్లింపబడును.

2) టెండరు దాఖలు చేయుటకు అవసరమైన ఇతర సమాచారములు పంచాయితీ కార్యాలయము పనిచేయు వేళల్లో విచారించవచ్చును.

(సం.) శ్రీమతి బద్దా చంద్రకళ
పంచాయితీ కార్యదర్శి
పెనుగుదురు

సూర్య

తూర్పుగోదావరి

శనివారం

30 మార్చి 2024



## అన్నదాన భవన నిర్మాణానికి విరాళం



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి అన్నదాన భవన నిర్మాణానికి శుక్రవారం తాళ్లరేవు మండలం కాపులపాలెంకు పెండ్యాల ప్రకాష్, రాధా దంపతులు రూ.50,116 లు విరాళంగా అందించారు. వీరికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, డిప్యూటీ కమిషనర్ భూపతి రాజు కిషోర్ కుమార్, కమిటీ సభ్యులు, సిబ్బంది స్వామివారి చిత్రపటం అందించారు.
××××

## వివాహ వయసు వచ్చాకే పెళ్లి చేయాలి



**కాకినాడ, మేజర్ న్యూస్ :** శారీరక ఎదుగుదల, మానసిక పరిపక్వతను దృష్టిలో పెట్టుకుని తగిన వివాహ వయసు వచ్చిన తర్వాతనే ఆడపిల్లకు పెళ్లి చేయాలని న్యాయవాది యనమల రామం పేర్కొన్నారు. సర్పవరం జంక్షన్ లో బోటు క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో జరిగిన అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. నేటి సమాజంలో నెలకొన్న ఆర్థిక అసమానతలు, నిరక్షరాస్యత, ఆస్తి రక్తసంబంధికులకు దక్కాలని, మేనరికం తదితర కారణాలతో బాల్య వివాహాలు జరుగుతున్నాయని అన్నారు. చిన్నతనంలో వివాహం చేయడం వలన హార్మోన సమస్యలు, రక్తహీనత, గర్భస్రావాలు జరిగే అవకాశం ఉందని అన్నారు. ఒక్కొక్కసారి ప్రసవ సమయంలో తల్లి బిడ్డ మృతి చెందే అవకాశం ఉందన్నారు. అందుచేత అమ్మాయికి 18, అబ్బాయికి 21 ఏళ్లు నిండే వరకు వివాహం చేయరాదన్నారు. బాల్య వివాహం చేసేవారితో పాటు ప్రోత్సహించినవారు కూడా నేరస్తులేనని రామం తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడ పార్లమెంట్లో కూటమిదే విజయం

### - రూరల్ సమస్యలపై ప్రత్యేక మేనిఫెస్టో
### - కాపులు మద్దతు కూటమికే



**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** కాకినాడ పార్లమెంట్లోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలతోపాటు పార్లమెంటు స్థానం కూడా టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి బలపరిచిన అభ్యర్థులే విజయం సాధిస్తారని టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు ప్రకటించారు. అలాగే కాకినాడ రూరల్ నియోజకవర్గంలో సమస్యలపై ప్రత్యేకమైన మేనిఫెస్టోను రూపొందిస్తున్నట్లు వారు తెలిపారు. శుక్రవారం కాకినాడ రూరల్లోని రమణయ్య పేటలో ఉన్న ఇటీవల టీడీపీ రాష్ట్ర కమిటీలో కార్యదర్శిగా నియమితులైన వాసిరెడ్డి ఏసుదాసు ఇంటి వద్ద విలేకరులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి ఏసుదాసు మాట్లాడుతూ కాకినాడ పార్లమెంట్ పరిధిలో అన్ని నియోజకవర్గాలు కూటమి బలపరిచిన అభ్యర్థులే విజయం సాధిస్తారన్నారు. కాపులకు ఎన్నో పథకాలు వారి అభివృద్ధికి నిధులు కేటాయించిన చంద్రబాబుకే కాపుల మద్దతు ఉంటుందని దాసు చెప్పారు. సరిగ్గా 43 ఏళ్ల క్రితం ఇదే రోజున టీడీపీ ఆవిర్భవించిందని తద్వారా ఎందరికో రాజకీయాలలో ఉన్నత స్థానం లభించిందన్నారు. అందరినీ మోసం చేసిన వైసీపీకి, జగన్ అండ్ కంపెనీకి వీడ్కోలు పలకాలని దాసు కోరారు. కాకినాడ రూరల్ నాయకులు నురుకుర్తి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ టీడీపీ ద్వారా బడుగు, బలహీన వర్గాలకు చెందిన నాయకులు నియామకమై ప్రజల సుస్థిర స్థానం కల్పించుకున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో వైసీపీని ఓడించి టీడీపీ గెలిపించాలని కోరారు. ప్రస్తుతం తెలుగుదేశం పాలన రాష్ట్రానికి అవసరమని దుష్ట వైసీపీ పాలన వల్ల రాష్ట్రం ప్రగతి పథంలో వెనుకబడిపోయిందన్నారు. కాకినాడ రూరల్ జనసేన అభ్యర్థి పంతం నానాజీ మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో అందరూ కలిసి సైకిల్, గాజు గ్లాస్ గుర్తులకు అశేషమైనటువంటి ప్రచారం కల్పించాలన్నారు. దీనికి కలిసికట్టుగా క్షేత్ర స్థాయిలో పనిచేయాలని సూచించారు. గ్రామీణ స్థాయిలో జనసేన, టీడీపీ బలంగా ఉందని అందుకు బీజేపీ నేతలు పూర్తిగా సహకరిస్తున్నట్లు చెప్పారు. వచ్చే ఎన్నికల్లో డ్రగ్స్, మాఫియా, అవినీతి, అరాచక ప్రభుత్వమైన వైసీపీని ఇంటికి సాగనంపాలని సూచించారు. కాకినాడ రూరల్ నియోజకవర్గంలో స్థానిక సమస్యలను తెలియజేసే ఒక మేనిఫెస్టోను తయారు చేస్తున్నట్లు చెప్పారు. కాకినాడ రూరల్ నియోజకవర్గంలో దొంగ పట్టాలను ఇచ్చేందుకు సంబంధిత ప్రజాప్రతినిధి పావులు కలుపుతున్నారని ఆ పట్టాలు నిజమైనవి కావని, అవి నకిలీ పట్టాలని ప్రజలు గ్రహించాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో ఉమ్మడి కూటమి ప్రభుత్వాన్ని గెలిపించాలని నానాజీ కోరారు.
ఈ సమావేశంలో జనసేన, టీడీపీ, బీజేపీ నేతలు బసవా ప్రభాకరరావు, సిరంగు శ్రీనివాస్, మాధవరపు శ్రీనివాసరావు, జంక్షన్ బాబ్జి, దూడల నాగభూషణ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు ప్రజల ఆత్మగౌరవ ప్రతీక అన్న నందమూరి తారక రామారావు

### - కాకినాడలో ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** తెలుగు ప్రజల ఆత్మగౌరవ ప్రతీక అన్న నందమూరి తారక రామారావు అని, ప్రతి పేదవాడికి కూడు, గుడ్డు, నీడ అందించాలనే ఆశయంతో పార్టీని స్థాపించి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు అన్న నందమూరి తారక రామారావు అని కాకినాడ సిటీ మాజీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు కొనియాడారు. తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా వనమాడి కొండబాబు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు మాజీ శాసనసభ్యులు చిక్కాల రామచంద్రరావుతో కలిసి తెలుగుదేశం పార్టీ జెండా పతాకావిష్కరణ చేసి అనంతరం అన్న నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించి సీట్లు పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా వనమాడి మరియు చిక్కాల మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం ఆనాడు 1982 లో మార్చి 28వ తేదిన తెలుగుదేశం పార్టీని ప్రకటించి, రాజకీయాలు అంటే అధికారం అనుభవించడం కాదని ప్రజలకు సేవ చేయడం అంటూ ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవాలయం అంటూ ప్రజల్లోకి వెళ్లి, బడుగు బలహీన వర్గాల ప్రజలు కేవలం ఓటర్లుగా మిగిలిపోకుండా రాజకీయాలను శాసించే స్థాయికి వెళ్ళాలి అనే ఆలోచనతో పార్టీలోను అటు పాలనలోనూ బడుగు బలహీనవర్గాలకు పదవులు కల్పించి, ఆనాటి నుంచి నేటి వరకు తెలుగు ప్రజల ఖ్యాతి అభ్యున్నతి లక్ష్యంగా తెలుగు ప్రజల సేవలో నిమగ్నమై ఉన్న పార్టీ తెలుగుదేశం పార్టీఅని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలి




**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** ఓటు హక్కును నిర్భయంగా నిష్పక్షపాతంగా వినియోగించాలని అవగాహన కల్పిస్తూ శుక్రవారం ఆత్రేయపురంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జరిగిన స్వీట్ ఆక్టివిటీ కార్యక్రమంలో రేషన్ డీలర్లు ఎండియు ఆపరేటర్ తో స్వీప్ ఆక్టివిటీ ని నిర్వహించారు. కార్యక్రమం లో డిప్యూటీ తాసిల్దార్ మహమ్మద్ ఇస్మాయిల్, సర్వేయర్ ప్రభావతి, వీఆర్వో జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## క్షుణ్ణంగా తనిఖీ చేయండి- ఆర్డీఓ



**అల్లవరం, మేజర్ న్యూస్ :** శుక్రవారం సాయంత్రం అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి & రెవెన్యూ డివిజనల్ అధికారి జి.కేశ వర్ధన్ రెడ్డి అల్లవరం సెంటర్ లో ఎంసిసి టీమ్, ఎఫ్ఎస్టి టీమ్ లు చేస్తున్న వాహన తనిఖీని పరిశీలించి స్వయంగా కొన్ని వాహనాలు తనిఖీలు చేసి ప్రజలకు నగదు రూ.50 వేలు మించి సరైన ఆధారాలు లేకుండా తీసుకువెళ్ళరాదని అవగాహన కల్పించారు. సీ విజిల్ యాప్ లో నమోదైన ఫిర్యాదులు 90 నిమిషాల్లో పరిష్కారం చేయాలని ఎఫ్ఎస్టి టీమ్ ను ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల్లో సదుపాయాలు, గ్రామాల్లో ఎన్నికల కోడ్ అమలుపై చర్యలు తీసుకోవాలని తహశీల్దార్, ఎంపిడిఓ లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బి.కృష్ణ మోహన్, తహశీల్దార్ సునీల్ కుమార్, ఎంఈవో-2 ఎస్. ఏడుకొండలు, ఆర్ఐ దుర్గా శ్రీను, పోలీస్ సిబ్బంది శేఖర్ బాబు, లక్ష్మి పాల్గొన్నారు.

## పార్టీతో పాటు పదవులకు రాజీనామా చేయండి

### -ఎమ్మెల్సీ అనంతబాబు



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** పార్టీకే కాదు పార్టీతో పాటు పార్టీ తెచ్చి పెట్టిన పదవులు కూడా రాజీనామా చేయండి అంటూ ఉభయగోదావరి జిల్లాల ఎమ్మెల్సీ అనంత ఉదయ్ బాబు సవాల్ విసిరారు. ఇటీవల ఏలేశ్వరం నగర పంచాయతీ చైర్పర్సన్ దంపతులు వైఎస్ఆర్సిపి పార్టీకి రాజీనామాను ప్రకటించారు. ఈ నేపథ్యంలో శుక్రవారం స్థానిక వైఎస్ఆర్సిపి క్యాంప్ కార్యాలయం వద్ద నియోజకవర్గం వైకాపా అభ్యర్థి మాజీ శాసనసభ్యులు వరుపుల సుబ్బారావు, ఎమ్మెల్సీ అనంత ఉదయ్ భాస్కర్ (బాబు) సంయుక్తంగా పత్రికా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బాబు మాట్లాడుతూ పార్టీ ద్వారా లభించిన పదవులలో ఉంటూ పార్టీకి రాజీనామా చేయడం ఎంత హాస్యాస్పదమన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రత్తిపాడు నియోజవర్గంలోని వైసిపి పార్టీకి పెరుగుతున్న బలాన్ని చూసి, ఓర్వలేక ప్రక్క పార్టీ నాయకులతో కలిసి, లేనిపోని సాకులతో పార్టీల మార్పుకు, కల్లబొల్లి మాటలతో మారడం తగదని అన్నారు. తొలిత మాజీ ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు మాట్లాడుతూ ఎవరి నైతే పక్క నియోజవర్గం నుండి వచ్చిన నాయకుడు అంటున్నారో ఆయన ఉభయగోదావరి జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థి అని, ఆయన జిల్లాలో ఎక్కడైనా తిరిగి అవకాశం ఉందని అన్నారు. స్థానికంగా ఆయన నా బంధువు అని,ఆయన వైసిపి గెలుపే లక్ష్యంగా పనిచేస్తున్నాడని, స్థానిక నగర పంచాయతీలో పార్టీని తుంగలోకి తొక్కే ప్రయత్నం గత కొంతకాలంగా జరుగుతుందని ఆరోపించారు. ఈ నేపథ్యంలోనే ఆయన ఈ కుంటి సాకు చూపి పార్టీకి రాజీనామా చేశారని, పార్టీ గుర్తుపై గెలిచిన పదవులు అవసరం కానీ పార్టీ అవసరం లేదా? అంటూ ఆయన ఎద్దేవా చేశారు. అనంతరం ఎమ్మెల్సీ అనంత బాబు మాట్లాడుతూ తాను ఎమ్మెల్సీగా ఉభయగోదావరి జిల్లాలో ఎక్కడైనా పార్టీకి నష్టం జరిగిన, పేదవానికి అన్యాయం జరిగితే దానిని సరిదిద్ది పార్టీని బలోపేతం చేయడమే తన కర్తవ్యం ఉన్నారు. ఏలేశ్వరం నగర పంచాయతీలో గత కొంతకాలంగా పేదవారికి ఈ రకమైన అన్యాయం జరుగుతుందో మీడియా సోదరులందరికీ తెలుసు అన్నారు. దానిని సరిదితే ప్రయత్నంలోనే ముందు వెళ్తున్నామని దీనికి లోకల్ నాన్ లోకల్ అనే పదాన్ని తగిలించి తాము చేసిన తప్పులను కప్పిపుచ్చుకున్నందుకే ఈ రాజీనామా డ్రామాలు అని ఒకవేళ నిజంగా రాజీనామా చేయాలంటే పార్టీతో పాటు పార్టీ ద్వారా లభించిన పదవులు కూడా రాజీనామా చేయండి అని సవాల్ చేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల ఇన్చార్జ్ అడపా పార్థసారథి, నగర పంచాయతీ వైస్ చైర్ పర్సన్ మసిరపు బుజ్జి నాగేశ్వరరావు, కౌన్సిలర్లు సామంతర సూర్య కుమార్, సుంకర రాంబాబు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ జువ్విన వీర్రాజు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ఏప్రిల్ 8న కాకినాడలో అంబేడ్కర్ జీవితం, కృషి పై నృత్య రూప నాటక ప్రదర్శన

### - పోస్టర్ ఆవిష్కరించిన ప్రజా సంఘాలు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** బాబాసాహెబ్ డా. బి.ఆర్. అంబేద్కర్ జీవితం, కృషిని వివరిస్తూ హైదరాబాద్ అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ వారు రూపొందించిన "సంఘం శరణం గచ్ఛామి" నృత్య రూప నాటక ప్రదర్శన ఏప్రిల్ 8వతేదీసాయంత్రం సూర్యకళామందిరంలో ఏర్పాటు చేసినట్లు వివిధ ప్రజా సంఘాల నాయకులు ప్రకటించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఉదయం ఇంద్రపాలెం వంతెన అంబేద్కర్ విగ్రహం వద్ద నాటక ప్రదర్శనకు సంబంధించిన పోస్టర్ ను అంబేద్కర్ ఉద్యమ సీనియర్ నేత అయితాబత్తుల రామేశ్వరరావు, సిఐటియు అఖిల భారత ఉపాధ్యక్షురాలు జి. బేబిరాణి లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ దేశంలోనే కాకుండా ప్రపంచంలోనే పేరెన్నికగన్న నాయకుడని తెలిపారు. ఆయన బాల్యంలో, యవ్వనంలో పడిన కష్టాలు, దేశం కోసం, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన కృషి, తపన ఈ నాటకం లో చూడవచ్చున్నారు. అంబేద్కర్ కొందరివాడు కాదు అందరివాడని ఈ నాటకం చూస్తే అర్థమవుతుందన్నారు. సిఐటియు, యుటిఎఫ్, జెవివి, కెవిపిఎస్, ఎస్ఎఫ్ఐ, ఐద్వా, డివైఎఫ్ఐ వంటి ప్రజా సంఘాలు అన్నీ సంయుక్తంగా ఈ నాటక ప్రదర్శన ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నగర ప్రజలు అంబేద్కర్ నాటక ప్రదర్శన జయప్రదం చేయాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి జి. ప్రభాకర వర్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి టి.రవి చక్రవర్తి, జెవివి జిల్లా అధ్యక్షులు కె.ఎం.ఎం.ఆర్. ప్రసాద్, రాష్ట్ర కమిటీ సభ్యులు జి.ఎస్. వర్మ, సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వ శేషబాబ్జీ, ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు కె. సత్తిరాజు, కోశాధికారి మలక వెంకట రమణ, నగర అధ్యక్షుడు పలివెల వీరబాబు, రూరల్ కన్వీనర్ టి.రాజా, ఐద్వా నగర కార్యదర్శి కె.నాగజ్యోతి, కెవిపిఎస్ నగర నాయకులు కటారి పద్మనాభం, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.జి.సూరిబాబు, నగర అధ్యక్షుడు ఎ.సంజయ్, శ్రామిక మహిళా నేతలు చంద్రమళ్ళ పద్మ, నర్ల ఈశ్వరి, ఈ.చంద్రావతి, సిహెచ్. వేణు, డివైఎఫ్ఐ నాయకులు పి.దుర్గా ప్రసాద్ పాల్గొన్నారు.

## బంగారు ఆభరణాల దొంగ అరెస్ట్

### - 143 గ్రాముల 3 బంగారు గొలుసులు స్వాధీనం



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కల్యాణ మండపంలలో జరిగే వివాహ కార్యక్రమంలలో ఆహ్వానితుడిగా హాజరై బ్యాగ్‌లలోని బంగారు ఆభరణాలు దొంగిలించే ముద్దాయిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ నెల 17న సర్పవరం పోలీస్ స్టేషన్ పరిధిలో గల కమ్మ కల్యాణ మండపంలో మధ్యాహ్న సమయంలో జరిగిన వివాహ ఫంక్షన్ కార్యక్రమంలో ఆహ్వానితుడిగా హాజరు అయి తర్వాత కలివిడిగా తిరుగుచు అచ్చట సోఫాపై ఉంచిన హ్యాండ్ బ్యాగ్‌లోనుంచి లాకెట్ కలిగిన మూడు బంగారు చైన్లు సుమారు 148 గ్రాములు బరువు కలిగినవి ఎవరో గుర్తుతెలియని వ్యక్తి దొంగిలించినట్లు పోలీసులకు ఫిర్యాదు అందినది. అంతట దానిపై సర్పవరం స్టేషన్ నందు 213/2024 ఖ /ం 380 ఖజ గా కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు. కాకినాడ జిల్లా ఎస్పీ ఎన్.సతీష్ కుమార్ ఆదేశాల మేరకు కాకినాడ అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) ఎం.జె.భాస్కరరావు మరియు కాకినాడ డిఎస్పీ కె.హనుమంతరావు సూచనల మేరకు ఒక ప్రత్యేక దర్యాప్తు బృందమును ఏర్పాటు చేయడం జరిగినది. పై కేసులో దర్యాప్తు బృందం విచారణ చేపట్టి పిఠాపురం పట్టణంకు చెందిన కె.వీరశంకర్ అనే నిందితుడిని ఈ నెల 28న అరెస్ట్ చేసి చోరీ సొత్తు రికవరీ చేసి స్వాధీనం చేసుకుని నిందితుడిని శుక్రవారం కోర్టు నందు హాజరుపరచడం జరిగినది మరియు ముద్దాయికి 14 రోజులు రిమాండ్ విధించడం జరిగింది. ఈ కేసులో దర్యాప్తు బృందం ఎఎస్సై జి.బలరాం మూర్తి, హెచ్‌సి లు జి.సత్తిబాబు, ఐ.గణేష్ బాబు, పి.సత్యనారాయణరాజు, పిసి కె.వెంకటరత్నం లను ఉన్నతాధికారులు అభినందించడం జరిగినది.

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు ఆర్వో లు కృషి చేయాలి



**కాకినాడ, మేజర్ న్యూస్ :** జిల్లాలో పార్లమెంట్, అసెంబ్లీ 2024 సాధారణ ఎన్నికలను ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించే విధంగా రిటర్నింగ్ (ఆర్వో) లు పనిచేయాలని కాకినాడ జిల్లా కలెక్టర్ జె.నివాస్ అన్నారు. శుక్రవారం కాకినాడ కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆయన.. ప్రసూతి సెలవుపై వెళుతున్న కాకినాడ గత కలెక్టర్ డా.కృత్తికా శుక్లాతో కలిసి ఆర్వోలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ జె.నివాస్ మాట్లాడుతూ జిల్లాలో అత్యధిక శాతం ప్రజలు ఓటు హక్కును వినియోగించుకునే విధంగా ఆర్వోలు ఓటర్లకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో ఉన్న ఓటర్లు జాబితా, ఈపీ రేషియో, జెండర్ రేషియో, పోలింగ్ కేంద్రాల వివరాలు, లొకేషన్లు, సెక్టార్లు, రూట్లు తదితర వివరాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. టెంపరరీ స్ట్రాంగ్ రూములు, స్టోరేజ్ పాయింట్లు, డిస్ట్రిబ్యూషన్ సెంటర్లు, కౌంటింగ్ సెంటర్లో ఎక్కడెక్కడ ఏర్పాటు చేశారు అందులో చేసిన వసతులు తదితర వాటిపై చర్చించారు. జిల్లాలో ఏర్పాటుచేసిన వివిధ టీములపై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. నియోజకవర్గాలవారీగా అందుబాటులో ఉన్న ఈవీఎంలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. 85 సంవత్సరాలు పైబడిన ఓటర్లు, దివ్యాంగుల ఓటర్లు తదితర వివరాలపై కలెక్టర్ జె.నివాస్ సమీక్షించారు. ఈ సమావేశంలో పిఠాపురం ఆర్వో జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి, తుని ఆర్వో కె.వి.రామలక్ష్మి, ప్రతిపాడు ఆర్వో ఏ. శ్రీనివాసరావు, కాకినాడ రూరల్ ఆర్వో కాకినాడ ఆర్డీవో ఇట్ల కిషోర్, పెద్దాపురం ఆర్ఓ పెద్దాపురం ఆర్డీవో జే.సీతారామారావు, కాకినాడ సిటీ ఆర్వో మున్సిపల్ కమిషనర్ జే.వెంకటరావు, జగ్గంపేట నియోజకవర్గ ఆర్వో యం. శ్రీనివాసరావు, ఏఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

## అందరూ కలిసి నడిచే మార్గం.. దైవ మార్గం..

### -ప్రముఖ కవి నూనె రమేష్..



**వి.ఆర్.పురం, మేజర్ న్యూస్ :** ఆహ్లాదం, ఆనందం, బంధాలు అనుబంధాలు,చదువులు భారతీయ సంస్కృతిలో భాగంగా, చిన్నా,పెద్ద, అనే తేడాలేకుండా, జీవితాన్ని అందంగా మలుసుకోవడమే భారతీయ సంస్కృతని ప్రముఖ కవి నూనె రమేష్ అన్నారు.
శుక్రవారం గుడ్ ఫ్రైడే సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన భారతీయ సంస్కృతిపై అద్భుతమైన విషయాలు పంచుకున్నారు. (భగవద్గీత) వేదాలు చదివితే గొప్పవారౌతారని, ఖురాన్ చదివితే పేదవారికి సహాయం చేసేగుణం ఉంటుందని,బైబిల్ చదివితే మంచి అలవాట్లు ఆచరిస్తారని, ఏది ఏమైనా అందరి మార్గం ఒక్కటేనని ఆయన స్పష్టంగా వివరించారు. హిందువులు, క్రిస్టియన్లు, ముస్లింలు, సిక్కులు, బౌద్ధులు, అందరికీ (గాడ్)దేవుడు ఒక్కడేనని ఆయన తెలిపారు. దైవ మార్గాన్ని ఆచరించే ప్రతీ ఒక్కరూ ఆదర్శంగా నిలుస్తారని వివరించారు. కక్షలు, కారుణ్యాలు, కుళ్లు, కుతంత్రాలు, మరచి మానవాళి మనుగడకు అందరూ ప్రయత్నించాలని, (కొలిచే)ఆరాధించే వ్యత్యాసం ఉన్నా మార్గం ఒక్కటేనని, అందరూ కలిసి జీవించేందుకు విశాల భారతదేశం తనవడిలో ఆశ్రయం ఇచ్చి ఆదరిస్తుందని ఆయన చెప్పారు. నేను చేసే రచనను ఆస్వాదిస్తూన్న ప్రతీ ఒక్కరికీ పేరు పేరున, కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



ఎటపాక, మేజర్ న్యూస్ : అల్లూరి సీతారామరాజు జిల్లా మండల పరిధిలోని నెల్లపాక గ్రామంలో టీడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు ఏలూరి వెంకన్న అధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. రంపచోడవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ పరిశీలకులు చెల్లబోయిన శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఎమ్మెల్యే అభ్యర్థి టికెట్ ఎవరికి కేటాయిస్తే వారికి మనందరం కలసి పని చేయాలి అని, అలాగే ప్రతి ఒక్కరు వర్గ భేదాలు లేకుండా కష్టపడి సమన్వయముతో పార్టీని ముందుకు తీసుకువెళ్ళాలి అని అన్నారు. ప్రతి కార్యకర్త, నాయకులు ఎమ్మెల్యే అభ్యర్థి మిరియాల శిరీష దేవి గెలుపు కోసం పార్టీ అభివృద్ధి కోసం కష్టపడి పని చేయాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జిల్లా నాయకులు కిలారీ వెంకటేశ్వరరావు, దొండపుడి రాంబాబు, మచినేనీ రాజేష్, వైస్ ఎంపీపీ దోంతు మంగేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ నిడదవోలు సూర్యనారాయణ, నలజాల శ్రీకాంత్, పురేటి వెంకటేశ్వరరావు, గుండెల నరేష్ గుప్త, రెడ్డి రామకృష్ణ, యర్రా మహేష్, బొల్ల రమేష్, మానికల వీరస్వామి, దుద్దుకురి నాగు, సవలం ముత్తులు, వెంకన్న మాచినెని, వెంకన్న, చంద్ర భార్గవ్, చంద్ర నరేష్, అవదాల నాగేశ్వరరావు, పెనుబల్లి వెంకన్న, దుర్గా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవం



**అంబాజీపేట, మేజర్ న్యూస్ :** 42వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పుల్లేటికుర్రు గ్రామం లో ఎన్టీఆర్ యువసేన అధ్యక్షులు వక్కలంక బుల్లియ్య ఆధ్వర్యంలో ఆయన నివాసం వద్ద ఘనంగా నిర్వహించారు. టీడీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ చిన్నం బాల విజయరావు, పుల్లేటికుర్రు సర్పంచ్ జల్లి బాలరాజు ముఖ్య అతిథులుగా హాజరై టీడీపీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ జెండాను ఎగరవేసి వక్కలంక బుల్లియ్య సమకూర్చిన కేక్ కట్ చేసి కార్యకర్తలకు అందచేసారు. ఈ కార్యక్రమంలో జనసేన గ్రామ అధ్యక్షులు ఉప సర్పంచ్ వీర రవి, రాష్ట్ర ఎంబీసీ సంచార జాతుల డైరెక్టర్ యడ్లపల్లి తుక్కియ్య, చందన సత్తిబాబు, వీవర్స్ నాయకులు టీడీపీ యువనాయకుడు, బాసిన సురేష్, అంకం విజ్జేశ్వరరావు, చల్లా గణపతి, ఎం.సత్తిబాబు, కె.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి రెడ్ క్రాస్ సభ్యులు సహాయం



**అంబాజీపేట, మేజర్ న్యూస్ :** పుల్లేటికుర్రు గ్రామంలో ఇటీవల సంభవించిన అగ్ని ప్రమాదానికి సర్వం కోల్పోయిన గాడ నాగబాబు కుటుంబానికి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రెసిడెంట్ మరియు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆదేశాల మేరకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కోరుకొండ సత్యనారాయణ (ఢిల్లీ నారాయణ) సూచనలతో పుల్లేటికురు గ్రామ సర్పంచ్ జల్లి బాలరాజు మరియు ఉపసర్పంచ్ వీరా రవి చేతులమీదుగా టార్పాలిన్, వంట సామాగ్రి, హైజినికిట్స్, బెడ్ షీట్ అందచేసారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సభ్యులు బెహరా వీర హనుమంతరావు, రెడ్ క్రాస్ బాలరాజు, బి. సందీప్, ఎన్ శ్రీనివాస్, సూర్యచంద్రరావు, సి.హెచ్. సత్యనారాయణ, ఆర్.నాగరాజు, ఫీల్డ్ కోఆర్డినేటర్ వై.రత్నం, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్** : ఆత్రేయపురం మండల పరిధిలోని పలు గ్రామాల్లో శనివారం తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆత్రేయపురం గ్రామంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ముదునూరి వెంకటరాజు గబ్బర్ సింగ్ అధ్యక్షతన పార్టీ జెండాను ఎగరవేసి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కరుటూరి నరసింహారావు, తోటకూర సుబ్బరాజు, కాయల జగన్నాధం, దొడ్డపనేని త్రినాథ్, దొడ్డపనేని ప్రసాద్, ముదునూరు సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు. జై తెలుగుదేశం, జోహార్ ఎన్టీఆర్, జై చంద్రబాబు నాయుడు, జై లోకేష్, జై పవన్ కళ్యాణ్ అంటూ కార్యకర్తలు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వెంకట్ రాజు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## వాహనదారులు ఎన్నికల నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు

### -సీఐ సన్యాసినాయుడు



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున వాహనదారులు ఎన్నికల నియమ నిభంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తప్పవని రాజవొమ్మంగి సీఐ సన్యాసినాయుడు హెచ్చరించారు. శుక్రవారం మండలంలోని దూసరపాముగ్రామ శివారు కింద్రరోడ్ జంక్షన్ వద్ద సర్కిల్ ఇన్స్పెక్టర్ఎన్ సన్యాసి నాయుడు, ఎస్ ఐ వెంకయ్య ముమ్మరంగా వాహనాలు తనిఖీలు నిర్వహించారు. వచ్చే ఎన్నికల దృష్ట్యా ఎన్నికల కోడ్ అమలలో ఉన్నందున కారు డిక్కీలు తనిఖీ చేశారు. నగదు, సారాయి, గంజాయి, మారక ద్రవ్యాలు అక్రమ రవాణా నివారించడంలో భాగంగా తనిఖీలు చేపట్టడం జరుగుతుందని సీఐ సన్యాసినాయుడు తెలిపారు.ఏలేశ్వరం నుండి నర్సీపట్నం వచ్చి పోయే వాహనాలను నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వాహనదారులతో సర్కిల్ ఇన్స్పెక్టర్ సన్యాసి నాయుడు మాట్లాడుతూ వాహనదారులు అందరూ ఎన్నికల నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, డ్రైవింగ్ లైసెన్స్, రికార్డ్ లు సక్రమంగా లేకపోతే చర్యలు తప్పవన్నారు. ఈ తనిఖీల్లో రాజవొమ్మంగి ఎస్సై యస్ . వెంకయ్య , పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## యేసుక్రీస్తు సర్వమానవాళి కోసం తన ప్రేమను పంచారు

### -యేసుక్రీస్తు(ప్రభువు) అందరివాడు

### -పాస్టర్ డేవిడ్ లివింగ్ స్టన్



వి.ఆర్.పురం,మేజర్న్యూస్ : సర్వమానవాళి కోసం ఏసు క్రీస్తు తన ప్రేమానురాగాలు పంచారని, సాలెం ప్రేయర్ హౌస్ పాస్టర్ డేవిడ్ లివింగ్ స్టన్ తెలియజేశారు. శుక్రవారం మండలంలోని సంతపాకల వద్ద సాలెం పేరహౌస్ మందిరంలో సర్వ మానవాళి కోసం సిలువ మరణం పొందిన ఏసుక్రీస్తు ప్రేమను వాత్సల్యాన్ని కొనియాడుతూ, ఏసుక్రీస్తు శిలువ కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా కృతజ్ఞతలు తెలుపుతూ గుడ్ ఫ్రైడే సాలెం ప్రేయర్ హౌస్ మందిరంలో క్రైస్తవ సోదరి సోదరులు శుక్రవారం ప్రత్యేక ఆరాధన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఉపవాస ప్రార్థనలతో మండలంలో అన్ని చర్చిలలో క్రైస్తవులు ఆరాధన కార్యక్రమాల్లో నిమగ్నమయ్యారు. ఏసుక్రీస్తు ఆత్మార్పణను,శిలువ వేయబడిన తర్వాత ఏసుక్రీస్తు మాటలను, మానవాళి శ్రేయస్సు కోసం క్రీస్తు చేసిన ప్రబోధనలను పాస్టర్ డేవిడ్ వివరించారు.గుడ్ ఫ్రైడే ఆరాధన ప్రసంగాన్ని సుదీర్ఘంగా వివరించారు. సెయింట్ ఆన్స్ చర్చ్ ఫాదర్స్,మరియు సిస్టర్స్, విద్యార్థినీలు, గుడ్ ఫ్రైడేని పురస్కరించుకుని,ఏసుక్రీస్తును ఆరాధిస్తూ! ప్రార్థనలు చేస్తూ! సాలెం ప్రేయర్ హౌస్ పాస్టర్లు డేవిడ్ లివింగ్ స్టన్, గుడ్ ఫ్రైడే పవిత్రతను తెలియజేస్తూ సందేశం ఇచ్చారు. ప్రత్యేక ఆరాధన కార్యక్రమాలు నిర్వహించారు.ఎనిమిదవ ఆదివారం ఉదయం,వరరామచంద్రాపురం మండలంలోని కార్యక్రమం, మరియు 31న, ఈస్టర్ సండే ఆరాధన కార్యక్రమాల నిర్వహణకు క్రైస్తవ సహోదరులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.ఈ ప్రార్ధనా కార్యక్రమంలో క్రైస్తవులు భారీగా పాల్గొని ప్రార్ధనా కార్యక్రమం నిర్వహించారు.

## ఆకట్టుకున్న "అల్లూరి సీతారామరాజు" నాటకం



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** జగ్గంపేట మండలం మల్లిసాల గ్రామ శివారులో ఉన్న సింగరమ్మ అమ్మవారి దేవస్థానం ఉత్సవాలలో భాగంగా గురువారం రాత్రి స్వాతంత్ర్య సమరయోధుడు, అల్లూరి సీతారామరాజు చరిత్ర పరిశోధకులు పడాల రామారావు రచించిన అల్లూరి సీతారామరాజు నాటకం ప్రదర్శించబడింది. ఈ సందర్భంగా జరిగిన సభకు దేవస్థానం కమిటీ చైర్మన్ తొట్టిపూడి నాగేశ్వరరావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలర్పించిన తెలుగు తల్లి ముద్దుబిడ్డ అల్లూరి సీతారామరాజు నాటకాన్ని ప్రదర్శించడం, ఆ నాటక రచయిత పడాల రామారావు తనయుడు జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పడాల వీరభద్రరావు ముఖ్యఅతిథిగా పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఈ సందర్భంగా పడాల వీరభద్రరావు మాట్లాడుతూ తెలుగుజాతి పౌరుష ప్రతాపాలను ప్రపంచానికి చాటిన విప్లవ యోధుడు అల్లూరి సీతారామరాజు అని, ఆయన నాటక ప్రదర్శనకు సింగరమ్మ అమ్మవారిదేవస్థానంకమిటీ అవకాశం కల్పించడం అభినందనీయమని అన్నారు. అల్లూరి, భగత్ సింగ్ వంటి స్వాతంత్ర్య సమరయోధులను యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అల్లూరి పాత్ర పోషించిన గోపు రాంబాబును పడాల అభినందించారు. సీతారామరాజు పాత్రను తునికి చెందిన గోపు రాంబాబు పోషించారు. నాటకంలో రెండు ఘట్టాలు సభికులను విశేషంగా ఆకర్షించాయి. సినీనటులు,తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు అల్లూరి సీతారామరాజు సినిమా తీయడం గురించి 1956లో పడాల రామారావు రచించిన ఒక పాటను ఘంటసాల తదితరులుపాడి రికార్డు చేయబడిన...'ఉప్పొంగి ఓ తెలుగు బిడ్డ...స్వాతంత్ర్య విప్లవ సమర రంగాన' అనే పాటతో అభినయం, వందేమాతరం అంటూ చివరగా బ్రిటీష్ ముష్కరుల తుపాకీ గుళ్ళకు నేలకు ఒరిగిన ఘట్టం సభికులను ఉత్తేజపరుస్తూ ఆకట్టుకున్నాయి. నాటకంలో అన్ని పాత్రలు పోటాపోటీగా నటించారు. నేపథ్య గాయకులు, సంగీతం చక్కగా సమకూర్చారు.

# కాకినాడ జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన జె.నివాస్



**కాకినాడ, మేజర్ న్యూస్ :** శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో కాకినాడ జిల్లా కలెక్టర్ గా జె.నివాస్ బాధ్యతలు చేపట్టారు. తొలుత ఆయనకు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్‌సుందర్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి డా. డి.తిప్పే నాయక్, ఇతర జిల్లా స్థాయి వివిధ శాఖల అధికారులు స్వాగతం పలికారు.ఈసందర్భంగాజిల్లా కలెక్టర్ జే.నివాస్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం 2024 సాధారణ ఎన్నికలకు సంబంధించిన షెడ్యూలు ప్రకటించిన నేపథ్యంలో జిల్లాలో ఎన్నిక ప్రవర్తన నియమావళి పటిష్టంగా అమలు చేయడంతో పాటు ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల ప్రక్రియ నిర్వహించేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. అభ్యర్థులకు కావలసిన అనుమతులు అన్నీ ఇస్తూ, ప్రజలకు ఏసౌకర్యాలుకల్పించాలోవాటిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించడం జరుగుతుందని ఆయన తెలిపారు.ఈసీఐనిబంధనల ప్రకారం రాజకీయ పార్టీలఅభ్యర్థులకు ఏ విధంగా అనుమతులుఇవ్వాలో,ఎన్నికల ప్రచారం, నామినేషన్ ప్రక్రియ, ప్రచారంఅనుమతులు ఎప్పుడు చేసుకోవాలి వంటి తదితర వాటిని ప్రణాళిక ప్రకారం చేపట్టడం జరుగుతుందన్నారు. ఈసీఐ ఎన్నికల నూతన మార్గదర్శకాలను దృష్టిలో ఉంచుకుని జిల్లాలో ఎన్నికల ప్రక్రియలో కిందిస్థాయి అధికారులను సమన్వయం చేసుకొని ఎన్నికల ప్రక్రియ విజయవంతానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ జే నివాస్ అన్నారు. జిల్లా కలెక్టర్ గా అన్ని శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ మీడియా సహకారంతో కాకినాడ ప్రజలకు అందుబాటులో ఉండి కాకినాడ జిల్లాను అన్ని రంగాల్లో ముందుకు తీసుకు వెళ్లేందుకు తనవంతు బాధ్యతగా కృషి చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ ఎ.శ్రీరామచంద్రమూర్తి, కాకినాడ నగర పాలక సంస్థ కమిషనర్ జే.వెంకటరావు, కాకినాడ ఆర్డీవో ఇట్ల కిషోర్, హౌసింగ్ పీడీ ఎన్వీవీ సత్యనారాయణ, కుడా వీసీ కృష్ణమూర్తి, సమాచారశాఖ డీడీ నాగార్జున, కాకినాడ అర్బన్ తహసీల్దార్ కె.చెల్లన్నదొర, కలెక్టరేట్ ఏవో జీఎస్ఎస్ శ్రీనివాసు, కలెక్టరేట్ వివిధ విభాగాల అధిపతులు, ఇతర శాఖల అధికారులు సిబ్బంది జిల్లా కలెక్టర్ జే.నివాస్‌కు పుష్పగుచ్ఛములు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# కార్యకర్తలే వైసీపీ పార్టీ విజయం

### - కాకినాడ ఎంపీ వంగా గీత





**గొల్లప్రోలు, మేజర్ న్యూస్ :** గొల్లప్రోలు పట్నం రాయవరం రోడ్డు అచ్యుతకృష్ణ కళ్యాణ మండపంలో శుక్రవారం నిర్వహించిన వైయస్సార్ పార్టీ కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథులుగా కాకినాడ పార్లమెంటు సభ్యురాలు వంగా గీతా విశ్వనాథం విచ్చేశారు. ఈ సందర్భంగా వంగా గీతా విశ్వనాథం మాట్లాడుతూ వైయస్సార్ పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలన్నారు. పిఠాపురం నియోజకవర్గంలో వైయస్సార్ పార్టీ క్యాడర్ చాలా బలమైందన్నారు. పార్టీ విజయానికి కార్యకర్తలు, నాయకులు పూర్తిగా సహకరించి పార్టీ విజయానికి కట్టుబడి పని చేయాలని, వైయస్సార్ పార్టీ కుటుంబ సభ్యులలో అందరూ సమానమే అన్నారు. అంతకుముందు పిఠాపురం వైఎస్ఆర్ పార్టీ ఇన్చార్జి వంగా గీత వైయస్సార్ పార్టీ నాయకులు పిఠాపురం మార్కెట్ కమిటీ చైర్మన్ మొగలి బాబ్జి, గొల్లప్రోలు జడ్పిటిసి ఉలవకాయల నాగలోవరాజు, మొగలి అయ్యారావు, మొగలి సాంబశివ, జ్యోతుల బీముడు లాంటి సీనియర్ నాయకులు కార్యకర్తలతో పెద్ద ర్యాలీగా బయలుదేరి గొల్లప్రోలు అచ్యుత కృష్ణా కళ్యాణమండపం చేరుకున్నారు ఈ కార్యక్రమానికి కాకినాడ ఎంపీ వంగా గీత వెంట గొల్లప్రోలు శివాలయం చైర్మన్ మొగలి అప్పారావు, కీర్తి వెంకటరమణ, గంట అప్పలస్వామి, గొల్లప్రోలు 8 వ వార్డు కౌన్సిలర్ సింగం నాగేశ్వరరావు తోపాటు చందుర్తి ఉప సర్పంచ్ కోనేటి పెద్దకాపు, కౌన్సిలర్ గండేటి రాము, పలువురు కౌన్సిలర్లు, గృహ సారధులు, వైయస్సార్ పార్టీ క్యాడర్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సైన్స్ సమాజానికి దిక్సూచి

### - మోడరన్ విద్యాసంస్థల అధినేత లయన్ జి. వి.రావు



**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** సైన్స్ యొక్క ప్రాధాన్యతను, మానవుని జీవితంలో సైన్స్ యొక్క పాత్రపై విద్యార్థులకు అవగాహన కలిగించుటకు మోడరన్ విద్యాసంస్థలు వేదికగా విద్యాసంస్థల అధినేత లయన్ జి. వి.రావు అధ్యక్షతన శుక్రవారం పాలిటెక్నిక్ విద్యార్థులకు "దేశ అభివృద్ధిలో ఇస్రో పాత్ర" అనే అంశం పై సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నేషనల్ రిమోటింగ్ సెన్సింగ్ సెంటర్ విశ్రాంత శాస్త్రవేత్త రామమూర్తి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ అభివృద్ధిలో ఇస్రో పాత్ర ఎంతో కీలకమని,మన శాస్త్రవేతల కృషిని విద్యార్థులు గ్రహించాలని పేర్కొంటూ విద్యార్థులు శాస్త్రీయ దృక్పథంతో విద్యాభ్యాసన చేయాలని సూచించారు. ప్రత్యేక అతిధిగా హాజరైన రేవతి ఫౌండేషన్ అధ్యక్షులు కె.కృష్ణాసాయి మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలి అంటే విజ్ఞాన శాస్త్రమును శాస్త్రీయ దృష్టితో అధ్యయనము చేయాలని పేర్కొన్నారు. అనంతరం జి.వి.రావు మాట్లాడుతూ సైన్స్ సమాజానికి దిక్సూచి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మోడరన్ పాలిటెక్నిక్ విద్యార్థులు, మోడరన్ సంస్థల సిబ్బంది పాల్గొన్నారు.

# క్రీస్తు సిలువ యాత్ర యాగంతో మానవాళికి పాప విముక్తి

### - ఉయిక పిటర్ సింగయ్య



**ఎటపాక, మేజర్ న్యూస్ :** క్రీస్తు శిలువ యాత్ర యాగంతోనే మానవాళికి పాప విముక్తి కలిగిందని కృపా గాస్పెల్ చర్చి పాస్టర్ ఉయిక పీటర్ సింగయ్య అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలంలోని పట్టుచీర, పాలమడుకు, కుసుమన పల్లి, కృష్ణవరం గ్రామాలలో కృపా గాస్పెల్ చర్చి ఆధ్వర్యంలో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు జరిగాయి. కృపా గాస్పెల్ చర్చి పాస్టర్ ఉయిక పీటర్ సింగయ్య భక్తుల కొరకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రైస్తవులు జరుపుకునే ముఖ్యమైన మూడు పండగలు లోక రక్షకుడు పుట్టినరోజున క్రిస్మస్, సిలువ వేసిన రోజు గుడ్ ఫ్రైడే, సమాధి నుంచి తిరిగి పునరుద్ధనుడిగా వచ్చిన రోజు ఈస్టర్ పండుగ చేసుకుంటారని ఆయన అన్నారు. క్రైస్తవులకు అత్యంత ముఖ్యమైన పర్వదినాల్లో గుడ్ ఫ్రైడే ఒకటి అని, ఆరోజు కల్వరిలో ఏసుక్రీస్తు వేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. సమస్త మానవాళి చేసిన పాపాల కోసం ఆయన శిలువపై ప్రాణాలు అర్పించారని, దైవ కుమారుడు, కరుణామయుడు ఏసుక్రీస్తు మానవాళి పాపాల నుండి విముక్తి చేయడానికి సిలువ వేయబడ్డాడని, త్యాగానికి ప్రతీక ఏసుక్రీస్తు అని ఆయన పేర్కొన్నారు. పాపుల కోసం ఏసుక్రీస్తు ఈ లోకంలో జన్మించి సిలువతో రక్తం చిందించి ప్రాణాలు అర్పించాడు అని ఆయన తెలిపారు. ఏసుక్రీస్తు సిలువలో పలికిన ఏడు మాటలు ద్వారా క్షమా గుణం, బాధ్యత, ప్రేమ, పాపాలను ఒప్పుకొనుట ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలని ఆయన తెలిపారు.

## కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్ పరిశీలించిన సిఈవో ముఖేష్ కుమార్ మీనా



**రాజానగరం, మేజర్ న్యూస్** : శుక్రవారము తూర్పు గోదావరి జిల్లా పర్యటనలో భాగంగా స్థానిక నన్నయ్య యూనివర్సిటీ ఆవరణలో ఏర్పాటు చేసిన వివిధ నియోజక వర్గాల కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్ పరిశీలించి తగిన సూచనలు చెయ్యడం జరిగిందనీ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా వెల్లడించారు. ఈ సందర్భంగా సిఈవో ముఖేశ్ కుమార్ మీనా సూచనలు చేస్తూ, ఈ వి ఎమ్, ఇతర అనుబంధ యూనిట్స్ భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్ వద్ద కట్టుదిట్టమైన భద్రతతో పాటు, ఇతర రక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. ముందుస్తు ఏర్పాట్లు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా కే. మాధవీలత , జిల్లాలోనీ ఏడు అసెంబ్లీ నియోజక వర్గాల నుంచీ ఓటింగ్ ప్రక్రియ పూర్తి అయిన తరువాత నియోజక వర్గాలు నుంచీ నన్నయ్య యూనివర్సిటీ ఆవరణలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ లకు తీసుకొని రావడం జరుగుతుందనీ అన్నారు. రిసెప్షన్ కేంద్రం వద్ద ఈ వి ఎమ్ లకు స్వీకరించిన అనంతరము ఒక నిర్దిష్టమైన రూట్ లో ఆయా నియోజక వర్గాల కి చెందిన స్ట్రాంగ్ రూమ్ కి తరలించాల్సి ఉంటుందనీ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత జిల్లాలో చేపట్టినా కార్యాచరణ ప్రణాళికలు , రూట్ మ్యాప్ పై సమగ్ర సమాచారం సి ఈ వో ముఖేష్ కుమార్ మీనా కు వివరించడం జరిగింది. ప్రతీ నియోజక వర్గం నుంచి ఈ వి ఎమ్ లు, ఇతర అనుబంధ యూనిట్స్ నన్నయ్య యూనివర్సిటీ కి తీసుకొని రావడం, వాటికి ప్రత్యేక రిసెప్షన్ కేంద్రం ఆయా నియోజక వర్గ స్ట్రాంగ్ రూమ్ సమీపంలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అసెంబ్లీ, పార్లమెంట్ నియోజక వర్గాల వారీగా బ్యాలెట్ యూనిట్స్ రిసెప్షన్ కేంద్రం నుంచి స్ట్రాంగ్ రూం వరకు తీసుకుని వొచ్చే సిబ్బందిని ప్రత్యేక డ్రెస్ కలర్ కోడ్ ఇవ్వడం జరుగుతుందనీ తెలిపారు. సి ఈ వో వారు సూచించిన సూచనల మేరకు చర్యలు తీసుకుంటామని మాధవీలత తెలియ చేశారు. ఎస్పి పి. జగదీష్ పోలీసు పరంగా అన్ని విధాల భద్రతా చర్యలు తీసుకోవడం, జిల్లా ఎన్నికల అధికారి తో సమన్వయం చేసుకోవడం జరుగుతోందనీ తెలిపారు. కలెక్టర్ మాధవీలత, ఎస్పీ పి. జగదీష్, రాజమండ్రీ రూరల్ ఆర్వో జె సి – ఎన్. తేజ్ భరత్, కొవ్వూరు ఆర్వో , సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ్ , సహయ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్ , రాజానగరం ఆర్వో/ ఆర్డీఓ ఏ. చైత్ర వర్షిణి, గోపాలపురం ఆర్వో – కె ఎల్ శివజ్యోతి, నిడదవోలు ఆర్వో – ఆర్ వి రమణా నాయక్,ఎమ్. మాధురీ , కే ఆర్ ఆర్ సి – ఎస్.డి.సి. ఆర్. కృష్ణా నాయక్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు ఎమ్. భాను ప్రకాష్, రెవెన్యూ, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్రీయ విద్యావిధానం కోసం పోరాడాలి



**కాకినాడ, మేజర్ న్యూస్ :** భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) కాకినాడ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక యూటీఎఫ్ హోమ్ నందు 3రోజులపాటు జరుగుతున్న జిల్లా విద్యా, వైజ్ఞానిక శిక్షణ తరగతులు శుక్రవారం ప్రారంభమైనవి. ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి ఎం.గంగా సూరిబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా మొదటిరోజు శాస్త్రీయ దృక్పథం మరియు సమాజం పరిణామం క్రమం క్లాస్ జాన్ విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి జి.ఎస్.ఎచ్.పి.వర్మ బోధించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజం లో శాస్త్రీయ దృక్పథం పెరగటం ద్వారా మాత్రమే సమాజ సమగ్ర అభివృద్ధి సాధ్యం అవుతుంది. శాస్త్రీయ దృక్పథం పెంపొందించడం, సంస్కరణ స్ఫూర్తిని పెంపొందించడం ప్రతి పౌరుని ప్రాథమిక బాధ్యత. నేటి విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం కలిగి ఉండాలి అనీ నూతన జాతీయ విద్యా విధానం వల్ల విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం కోల్పోతున్నారు అనీ అన్నారు. నూతన జాతీయ విద్యా విధానం వల్ల విద్యను మొత్తం కషాయికరణ చేస్తున్నారని అన్నారు. కావున నూతన విద్యా విధానాన్ని రద్దు చేసి శాస్త్రీయ విద్యా విధానం ప్రవేశం పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ క్లాస్ ప్రిన్సిపల్‌గా జిల్లా కమిటీ సభ్యులు సంజయ్ వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వాసు, గోపాల్, వంశీ, జయరామ్, దినిష్, అభిషేక్, భాస్కర్, వర్ణిక, సుష్మా, విద్యా, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగుదేశం పార్టీ అవిర్భావ దినోత్సవం వేడుకలు



**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ అవిర్భావ దినోత్సవం సందర్భంగా రూరల్ టిడిపి కో కో ఆర్డినేటర్ కటకంశెట్టి వెంకట ప్రభాకర్ (బాబీ) ఆధ్వర్యంలో కాకినాడ జిపిటి ఎదురుగా ఉన్న కటకంశెట్టి వెంకట ప్రభాకర్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి కటకంశెట్టి వెంకట ప్రభాకర్ (బాబీ), పెంకె శ్రీనివాస బాబా కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కటకంశెట్టి వెంకట ప్రభాకర్ (బాబీ) మాట్లాడుతూ ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవాలయం అనే నినాదంతో ఎన్టీఆర్ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించి నేటికి 41 సంవత్సరాలు పూర్తి చేసుకుని 42వ వసంతంలోకి అడుగు పెడుతుందని, టిడిపి పాలనలో బడుగు బలహీన వర్గాలకు అనేక మందికి రాజ్యాధికారంతోపాటు వారు అభివృద్ధి చెందేలా ఎన్టీఆర్ ఎంతో ప్రోత్సాహం అందించారని అన్నారు. ఎన్టీఆర్ ఆశయాలను నారా చంద్రబాబు నాయుడు ముందుచూపుతో తెలుగుదేశ పార్టీ మరింత పటిష్టంగా మారిందని, ప్రజల పక్షాన పోరాడుతూ వారి సమస్యలను పరిష్కరించే విధంగా టిడిపి చురుకైన పాత్ర పోషిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కరప మండల అధ్యక్షులు దేవు వెంకన్న, కో–ఆప్షన్ మాజీ సభ్యులు మట్ట ప్రకాష్ గౌడ్, ఎస్ఎస్ఎల్ జిల్లా అధ్యక్షులు కొల్లాబత్తుల అప్పారావు, కొండ వినయ్, బచ్చల కామేష్, కర్రీ శ్రీను, ఏటుకూరు నాగమణి, కోన వెంకటలక్ష్మి, రంగారావు, మార్కండేయులు, సత్తిబాబు, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రీస్తు త్యాగాలకు ప్రతీక శుభ శుక్రవారం



**కాకినాడ, మేజర్ న్యూస్** : మానవాళిని పాపాల నుంచి రక్షించడం కోసం ప్రభువైన ఏసుక్రీస్తు తన ప్రాణాలను అర్పించినందున శుభ శుక్రవారం ఎంతో పవిత్రమైనదిగా భావిస్తామని డాక్టర్ సువర్ణ రాజు పేర్కొన్నారు. రమణయ్యపేట ఏపీఐఐసీ కాలనీలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో శుభ శుక్రవారం ను పురస్కరించుకుని వృద్ధులకు నూతన వస్త్రాల పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రైస్తవులు ఏసుక్రీస్తు శిలువ మరణాన్ని స్మరించుకునే రోజు శుభ శుక్రవారం అని అన్నారు. ఇది క్రైస్తవ మతంలో ఒక ముఖ్యమైన సంఘటన అని అన్నారు. ప్రజలను చెడు నుంచి మంచి వైపు నడిపించడం కోసం క్రీస్తు శ్రమించారని డాక్టర్ సువర్ణ రాజు తెలిపారు. డి. మాధవిలత మాట్లాడుతూ క్రిస్టియానిటీ మతం కాదని, క్రీస్తును కలిగి ఉండటం అని అన్నారు. 33 సంవత్సరాలు జీవించిన యేసు క్రీస్తు ప్రతి వ్యక్తి దయ, కరుణ కలిగి ఉండటంతో పాటు పరులను గౌరవించమని, ప్రేమించమని బోధించారని అన్నారు. అనంతరం అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో వృద్ధులకు నూతన వస్త్రాలు పంపిణీ చేయగా ఏ.రామ్మూర్తి సౌజన్యంతో వృద్ధులకు భోజన వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, యనముల రామం, చింతపల్లి సుబ్బారావు, డిఆర్ శ్రీవత్సవ, డి. అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి పన్నులపై వడ్డీ రాయితీని సద్వినియోగం చేసుకోవాలి



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** ఇంటి పన్నులు ఖాళీ స్థలాల పన్నులపై రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వడ్డీ రాయితీని సద్వినియోగం చేసుకోవాలని పట్టణ ప్రజలకు మున్సిపల్ కమిషనర్ కేవీ పద్మావతి తెలిపారు. దీనిలో భాగంగా ఆమె ఇంటి పన్నుల వసూలు తీరును శుక్రవారం మున్సిపల్ ఆర్వో వేదుల చంద్రశేఖరం ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో సచివాలయం సిబ్బంది ఇంటి పన్నుల వసూలు తీరును పరిశీలించారు. అలాగే ఆదివారం రోజు కూడా మున్సిపల్ కార్యాలయంలో ఇంటి పనులు కట్టించుకోబడునని కావున ఈ అవకాశాన్ని పట్న ప్రజలు సద్వినియోగం చేసుకుని వడ్డీ రాయితీని పొందాలని ఆమె కోరారు.